జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
గురువారం
12-03-2026



WWW.DASHANEWS.COM

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు

- ❖ జీవితం ఒక్కటే.. ఆదర్శవంతంగా జీవించాలి : సూర్యాపేట ఎస్పీ కె.నరసింహ
- ❖ అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు
- ❖ డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి
- ❖ తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి
- ❖ తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి
- ❖ రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ❖ మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది
- ❖ డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిధి ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చుక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్... సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు ఉన్నారు.

## గొట్టిపర్తి లో పూలే విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో బుధవారం నాడు అరుంధతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టకు మరియు బాబు జగన్ జీవన్ రావు ల కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న పాల్గొని పూజలు చేశారు. వారు మాట్లాడుతూ... సమాజానికి పులే చేసిన సేవలను కొనియాడారు, వారి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ విగ్రహ ఏర్పాటుకు చొరవ చొప్పున యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అరుంధతి యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## గొట్టిపర్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్

❖ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బుధవారం ఘనంగా ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులు జీవితంలో ఒక ముఖ్యమైన దశలోకి అడుగుపెడుతున్నారని అన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను ఎలాంటి భయం లేదా ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠాలను పునరావృతం చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే అలవాటు ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించగలరని తెలిపారు.ఎలా చదవాలి, సమాధానాలను ఎలా రాయాలి అనే విషయాలపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులుపాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు పాఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అనంతరం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. ఈ ఫేర్వెల్ వేడుక విద్యార్థుల ఉత్సాహం, ఆనందంతో నిండిపోయి అందరికీ స్మరణీయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి పుల్లయ్య, డి సుజాత, శ్రీదేవి, వెంకటరెడ్డి, రమేష్, సురేందర్, కిరణ్, మమత, అక్షర ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు నరాల తిరుమలరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టరేట్లో మహిళా దినోత్సవ వేడుకలు

**దశ, మెదక్ నర్సాపూర్ :** మెదక్ జిల్లా కలెక్టరేట్ (IDOC)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే నూతన కలెక్టర్ ప్రతిమ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా వారిరువురు చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ ని సునీత లక్ష్మారెడ్డి కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## హెచ్‌పివి వాక్సిన్ తో బాలికలకు రక్షణ..

❖ బిఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు మల్కారి పద్మ



**దశ, ఓయూ:** మహిళల్లో వచ్చే సర్వైకల్ క్యాన్సర్ను నివారించడానికి బాలికలకు తప్పకుండా హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించాలని బిఆర్ ఎస్ నాయకురాలు మల్కారి పద్మ అన్నారు. బుధవారం లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో 1415 ఏళ్ల బాలిక లకు ఉచిత హెచ్పీవీ వ్యాక్సిన్ అందించే కార్యక్రమంలో హాజరయ్యారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బాలికల ఆరోగ్యంపై కేంద్రంలోని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుం దన్నారు. కార్యక్రమంలో పీ హెచ్ స్వరూప రాణి, సిస్టర్ స్వాతి ఆఫీసర్లు డా.లావణ్య, డా.వందన, వైద్య సిబ్బం ది రుఖియా బేగం, గీత తదితరులు ఉన్నారు.

## పాములపర్తి విద్యానగర్ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, శ్రీమంతాలు కార్యక్రమం



**దశ, సిద్దిపేట్:** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ పాములపర్తి విద్యానగర్ అంగన్వాడీ 1వ కేంద్రంలో బుధవారం అన్నప్రాసన, శ్రీమంతాలు, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భావని, బాలకిషన్, ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, పాల్గొని గర్భిణీ స్త్రీలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు నీరుడి రాజు, కొండని లక్ష్మి, దండు కరుణాకర్, కొండని నరేష్,మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జై బునిసా , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ ఎం సంధ్యారాణి,ప్రత్యూష,గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తండాలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

❖ అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**దశ, కల్వకుర్తి :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం శంకర్ కొండ తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సి ఓ ఓ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతులతో మినరల్ వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. గత పర్యటనలో ఇచ్చిన హామీని నెరవేర్చి, రూ.1,50,000 వ్యయంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యం చుట్టుపక్కల గన్యభగత్, సంద్రలగడ్డ తదితర తండాల ప్రజలకు కూడా లాభదాయకం అవుతుంది. రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో తన ప్రయాణం శంకర్ కొండ తండా నుండి ప్రారంభమైందని, గతంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్లు సహా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వెనుకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, ఫ్లోరైడ్, కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రతి తండాకు శుద్ధ త్రాగునీరు అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. తండావాసులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తున్నారని, తమ తండా నుండే ఆయన ప్రయాణం ప్రారంభమైనది అదృష్టమని అన్నారు. గతంలో రోడ్ల నిర్మాణానికి రూ.15 లక్షలు, ఇప్పుడు త్రాగునీటికి రూ.1.50 లక్షల సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ పరమేశ్వరి విజయ్, మాజీ సర్పంచ్ నారాయణ పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్, శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్, గాన్సీరామ్, రవి, గోపాల్, రత్ని, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ఈద్గాలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 21న జరిగే రంజాన్ పర్వదినం పురస్కరిం చుకుని ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని మునిసిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం భాషా నాయక తండాలో గల ఈద్గాను పరిశీలించి మాట్లాడారు. వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్ధనలు చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈద్గామైదానంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు.

ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పండగ రోజున నీటి వసతి కల్పించాలన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, విద్యుత్ బల్బులు లేని చోట బల్బులను ఏర్పాటు చేయాలని, మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంద్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి, డి ఈ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 13 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మహేష్, రమేష్, ఉప్పలయ్య, రసూల్, చాంద్ పాషా, రఫీ, చౌకత్ అలీ, బిక్షం, సాయి, జవాన్ రఫీ, వార్డు ఆఫీసర్ నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com